# జనవాహిని




## సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

కుర్చీ మడతపెట్టి..పాట సూపర్

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -71 ఆదివారం 31-12-2023 పేజీలు -4. వెల రూ.2/-

## ముఖ్యమంత్రి వెటకారం సరికాదు

- వాహనాలను కొని దాచుకోలేదు
-భద్రత అంతా ఇంటిలిజెన్స్ చూస్తుంది
-కాన్వాయ్ క్రూజర్లపై మీడియాతో
-ఎమ్మెల్సీ కవిత

వివరాలు 3లో



### మంత్రి బొత్స ఇంటి ముట్టడికి

## అంగన్‌వాడీల యత్నం

- పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డు పైన బైటాయింపు
-పోలీసులతో తోపులాటలో ఒకరికి గాయాలు
-మద్దతు తెలిపిన సిపిఎం, సిఐటియు నాయకులు




### రేపు నింగిలోకి

## పీఎస్ఎల్‌వీ సీ58 రాకెట్

నాలుగు దశల అనుసంధానం పనులు పూర్తి

పీఎస్ఎల్‌వీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 60వది



సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): జనవాహిని నూతన సంవత్సరం 2024, జనవరి ఒకటో తేదీ ఉదయం 9.10 గంటలకు సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ సీ58 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. నాలుగు దశల రాకెట్ అనుసంధానం పనులు పూర్తి చేసి.. ఎంఎస్‌టీ నుంచి ప్రయోగ వేదికకు అనుసంధానం చేశారు. ఈ ప్రయోగానికి సంబంధించి శనివారం ఎంఆర్‌ఆర్ సమావేశం నిర్వహించి ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డుకు అప్పగించారు. అనంతరం లాంచ్ ఆథరైజేషన్

- మిగతా 2లో పేజిలో

# మూసేసిన బళ్లను తెరిపించండి

బడిలని ఊరు ఉండకుండా చూడాల్సిందే

చదువుకోసం పట్టణాలకు వెళ్లే దురవస్థ రాకూడదు

డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమించండి

ఉమ్మడి జిల్లాకో ÷-కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక నిర్ణయం





హైదరాబాద్,డిసెంబర్30 జనవాహిని

తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బడిలేని గ్రామం ఉండరాదని అన్నారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే. ఏ ఒక్క బాలబాలికలు చదువు కోసం ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలను తెరిపించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలోమూసేసిన పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట ్లాడుతూ... .తెలంగాణలో బడి లేని పంచాయతీ ఉండొద్దన్నారు. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందేనని రేవంౡెడ్డి ఆదేశించారు. దీనికోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీకి చర్యలను తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డిఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన

- మిగతా 2లో పేజిలో

# అప్పుల ఊబిలో విద్యుత్ రంగం

- గత ప్రభుత్వం నిర్వాకం..లెక్కలన్నీ తారుమారు
- ఇప్పుడు సమష్టి కృషితో లక్ష్యాలను అధిగమిద్దాం
- బీటీపీఎస్ అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమాం





మణుగూరు జనవాహిని

విద్యుత్ సెక్టార్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టివే సిందని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. విద్యుత్ కొనుగోలుకు రూ.30,406 కోట్లు, బకాయిల పేరుతో రూ.59,580 కోట్లు అప్పు చేసి లెక్కలు లేకుండా తారుమారు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన ధ్వజమెత్తారు.భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను శనివారం భట్టి సందర్శించారు. జెన్‌కో అధికారులతో కలిసి వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి వివరాల గురించి అడిగి తెలుసుకు న్నారు. అనంతరం సీఈ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు.

- మిగతా 2లో పేజిలో


## ఆధునీకరించిన అయోధ్య స్టేషన్

- అయోధ్యధామ్ రైల్వే స్టేషన్ ప్రారంభం
-యోగితో కలిసి ప్రారంభించిన ప్రధాని మోడీ
-రోడ్‌షోతో ఆకట్టుకున్న ప్రధాని




## సిఎం రేవంత్‌రెడ్డితో నాగార్జున దంపతుల భేటీ

వివరాలు 2లో



పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన నాగ్

# ఆధునీకరించిన అయోధ్య స్టేషన్

అయోధ్య,డిసెంబర్30: అయోధ్య రైల్వే స్టేషన్‌ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. సిఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలసి ప్రధాని మోడీ ప్రారంభించారు. అలాగే పలు రైళ్లకు కూడా పచ్చజెండా ఊపారు. ఇప్పటికే ఉన్న స్టేషన్‌కి కొత్త హంగులు అద్ది మరింత అందంగా తీర్చి దిద్దారు. దీనికి అయోధ్య ధామ్ జంక్షన్ అని నామకణం చేవారు. దీనిని ఆధునీకరించేందుకు ప్రభుత్వం రూ.240 కోట్లు ఖర్చు చేసింది. లిఫ్టులు, ఎస్కలేటర్‌లు, వెయిటింగ్ హాల్స్, క్లాక్‌రూమ్స్‌తో పాటు ఫుడ్ ఎ÷-లాజాలు ఏర్పాటు చేసింది. రామ మందిర ఆకృతిలోనే స్టేషన్‌ని తీర్చి దిద్దారు. ఆ తరవాత యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి స్టేషన్‌ని పరిశీలించారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీకి ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికారు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ కూడా ఉన్నారు. రైల్వే స్టేషన్‌కి చేరుకునే క్రమంలో ప్రధాని మోదీ మెగా రోడ్ షో నిర్వహించారు. ఆయన అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని దారి పొడవునా ఆయనకు అభివాదం చేశారు. ఇదే స్టేషన్‌లో ఆరు వందేభారత్ రైళ్లతో పాటు, రెండు అమృత్ భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపారు. పుష్‌పుల్ టెక్నాలజీతో తయారు చేసిన ఈ రైళ్లు ఇప్పటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. రైల్వే స్టేషన్‌ని మొత్తం మూడు అంతస్తుల్లో నిర్మించారు. వందేభారత్ రైల్‌ని



ప్రారంభించిన తరవాత ఆ ట్రైన్‌లో ఎక్కారు ప్రధాని మోదీ. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ స్టేషన్‌లో ఇంకెన్నో ప్రత్యేకతలున్నాయి. చిన్నారుల కోసం ప్రత్యేకంగా వసతులు అందుబాటులో ఉన్నాయి. సిక్‌రూమ్ కూడా నిర్మించారు. టూరిస్ట్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌నీ ఏర్పాటు చేశారు. స్టేషన్ టాప్ ఫ్లోర్‌ని రాముని విల్లు ఆకారంలో నిర్మించారు.

అంతే కాదు. ఇందులో ఎయిర్ పోర్ట్ తరహా వసతులు కల్పించారు. ట్యాక్సీ బే కూడా ఉంది. అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం పర్యటిస్తున్న సందర్భంగా అయోధ్య లో ఆధునిక హంగులు, రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని మోదీ రెండు అమృత్ భారత్, ఆరు వందే భారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు అమృత్ భారత్ రైల్లోకి వెళ్లి విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. పర్యటనలో భాగంగా అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మోదీ ప్రారంభిస్తారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నాన్ ఏసీ రైలు పుష్-పుల్ రైలు. ముందూ వెనుక ఇంజిన్లు ఉంటాయి. దీనివల్ల తక్కువ సమయంలోనే రైలు వేగాన్ని అందుకోవడం తోపాటు, ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఇందులో 22 కోచ్‌లు ఉంటాయి. 12 సెకండ్ క్లాస్ త్రీటైర్ స్లీపర్ కాగా.. 8 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, రెండు గార్డు కంపార్ట్‌మెంట్స్ ఉంటాయి.

# మంత్రి బొత్సఇంటి ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

విజయనగరం,డిసెంబర్30: అంగన్వాడీ లు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మంత్రి బొత్స ఇంటిని ముట్టించేందుకు వెళుతున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. అంగన్వాడీల పై రాష్ట్ర ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని లేదంటే తగిన గుణపాఠం చెబుతామని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హేల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పైడిరాజు,ఎస్ అనసూయలు హెచ్చించారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు మీదుగా కోరాడ వీధిలో ఉన్న మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటికి వేలాదిమంది ర్యాలీగా చేరుకున్నారు. అప్పటికే డిఎస్పీ గోవిందరావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి అంగన్వాడీలు ను ఇంటి వరకు రానివ్వకుండా కొద్ది దూరంలో మంత్రి ఇంటి వైపు వెళ్లే రోడ్డు వైపు అడ్డుకున్నారు. దీంతో అంగన్వాడీలు రోడ్డు పై బైఠాయించారు. పోలీసులు నాయకత్వం రావాలని మంత్రి బొత్స ఇంటిలో లేరని కుటుంబ సభ్యులు ఉన్నారని తెలిపారు.మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలో ఉన్నారని, ఆయనను రప్పించాలని డిమాండ్ చేశారు.సుమారుగా రెండు గంటలు పాటు అదే రోడ్డు పై బైటాయించారు. మంత్రి లేకపోతే కుటుంబ సభ్యుల ఎవరు ఉంటే వారికి మేము అందరం వెళ్లి వినతి పత్రం ఇచ్చి వెళ్ళిపోత మని తెలిపారు.పోలీసులు ససేమిరా అనడంతో అంగన్వాడీ కార్యకర్తలు పోలీసులను నెట్టుకుని ఇంటికి వెళ్లేందుకు దూసుకెళ్లారు.దీంతో పోలీసులు అడ్డంగా పెట్టిన డివైడర్ ను తోసుకుంటూ ముందుకు వెళ్ళారు..దీంతో పోలీసులు 50 మంది నాయకులను వెంట తీసుకొని వెళ్ళి మంత్రి బొత్స సత్యనారాయణ పిన్నమ్మకు వినతి పత్రం అందజేశారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అంతకు ముందు కోట జంక్షన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించడంతో నగరంలో భారీగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది.బొత్స సత్యనారాయణ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి, అధ్యక్ష కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ, సి ఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు టి వి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ లు మాట్లాడుతూ అంగన్వాడీ లు గత 19 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అంగన్వాడీ ల డిమాండ్ల పరిష్కారం చేశామని చెప్పడం,తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.మేము ఏమి అదనంగా కోరడం లేదని,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

అన్ని రకాల ధరలు పెరిగాయన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు ఇవ్వడంలేదని అన్నారు.అంగన్వాడీ లకు ఇస్తున్న గౌరవ వేతనం పిల్లలకు పెట్టాల్సి వస్తుందన్నారు. మా సమస్యలు పెద్ద సమస్యలు కాదు ,లక్షలు కోట్ల రూపాయలు రాజకీయ నాయకులు, బడాబాబులు కు ఇస్తున్నారు
మేము నిరంతరం ప్రజలకు చిన్న పిల్లలకి,గర్భీనీలకు సేవలు అందిస్తున్నామన్నారు. సేవాభావంతో పని చేస్తున్న మాకు ప్రభుత్వం మా గురుంచి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. దేశంలో అనేక రాష్టాల్లో్ర మనకంటే వేతనాలు ఎక్కువ చెల్లిస్తున్నారు మన ప్రభుత్వం ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. ఎవ్వరూ లేనప్పుడు మా కేంద్రాలు తాళాలు పగలు కొట్టిన మీరు బొత్స ఇంటికి వెళ్లేందుకు అడ్డుకునే హక్కు ఎవరిచరని ప్రశ్నించారు.అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలు కొడితే మీరేమి చేశారని ప్రశ్నించారు.మంత్రి బొత్స సత్యనారాయణ మా సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే అంగన్వాడీ లు ఆగ్రహానికి గురైన గత ప్రభుత్వాలు గతే మీకు పడుతుందని హెచ్చరించారు. ముట్టడి కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు బి.సూర్యనారాయణ,యు ఎస్ రవికుమార్,బి.రమణ, మాణిక్యం, శ్యామల,కృష్ణమ్మ వెలాదిగా తరలి వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.


# మూసేసిన బళ్లను తెరిపించండి



(మొదటి పేజి తరువాయి)

పనులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలల్లో ఉన్న అవాంతరాలపై దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ సూచనలను చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులను తగిన ఆదేశాలను జారీ చేశారు. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విద్యాశాఖకు చెందిన పలు అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో.లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యా శాఖ దేవసేన, సీఎంఓ అధికారులు శేషాద్రి, షా-నవాజ్ కాసీం తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యంగల ఉద్యోగాలను సాధించే విధంగా ఈ స్కిల్ యూనివర్సిటీలు ఉండాలని అన్నారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘకాల కోర్సులను ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు. ఈ విషయంలో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలల్లో ఉన్న ఈ విధమైన స్కిల్ యూనివర్సిటీలని అధ్యయనం చేయాలని సూచించారు. కొడంగల్ నియోజక వర్గంతో పాటు తొమ్మిది జిలాల్లో ఈ స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకు గాను, విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్‌ను ఆదేశించారు.

# గుండెపోటు ముప్పు పెంచిన కరోనా



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా 18-45 మధ్య వయస్కుల గుండె పోటు మరణాలు సాధారణంగా ఏడాదికి లక్షకు నాలుగు ఉంటాయి. కానీ కరోనా కాలంలో ఈ సంఖ్య పెరిగింది. సాధారణ రోజుల తో పోలిస్తే కరోనా కాలంలో యువతీ యువకులు అత్యధి కంగా ఆకస్మిక గుండెపోటుకు గురై చనిపోయారు. దీనిపై భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) శాస్త్రీయ అధ్యయనం చేసింది.దీని ప్రకారం కరోనా రాని యువకులతో పోలిస్తే వైరస్ సోకిన వారు మొదటి వారంలో గుండెపోటుకు గురయ్యే అవకాశం మూడు రెట్లు ఎక్కువ ఉంది. అదే రెండో వారంలో రెండున్నర రెట్లు, 30 రోజుల తర్వాత రెండు రెట్లు ఎక్కువ అవకాశం ఉన్నట్లు తేలింది.
ఆల్కహాల్, సిగరెట్, డ్రగ్స్, మితిమీరిన వ్యాయామం లాంటి కారణాలతో పాటు కరోనా సోకడం యువతకు ముప్పు పెంచిందని నిర్ధారించింది.ముఖ్యంగా కోవిడ్ వ్యాక్సిన్ వల్ల మరణాలు సంభవించలేదని అధ్యయనం తేల్చింది. పైగా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నవారిలో ఆకస్మిక మరణాలు చాలా తక్కువగా ఉన్నట్లు గుర్తించింది.

# ముఖ్యమంత్రి వెటకారం సరికాదు

ములుగు,డిసెంబర్30
ముఖ్యమంత్రి, మంత్రుల భద్రతను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం చూస్తుందని, ముప్పును బట్టి భద్రతను కేటాయిస్తారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాన్వాయ్‌ని భద్రతకు అనుగుణంగా ఎలా, ఎక్కడ తీర్చిదిద్దాలన్నది పోలీసులు ఎప్పుడూ రహస్యంగానే ఉంచుతారని, అవసరమైనప్పుడు తీసుకొచ్చి కాన్వాయ్‌ని వినియోగిస్తారన్నారు. భద్రత విషయంలో రాజకీయ నాయకుల పాత్ర ఉండదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో తనకు ఇంత భద్రత, అంత భద్రత ఉండాలని కేసీఆర్ కోరలేదని, పోలీసులే అవసరమైనంత భద్రత కల్పించారని ప్రస్తావించారు. అయితే, దాన్ని పెద్ద అంశంగా చేసి వాహనాలను విజయవాడలో దాచిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెటకారంగా మాట్లాడడం ఆయన గౌరవాన్నే తగ్గిస్తుందని అన్నారు. సీఎం వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. కాళేశ్వరం అంశంపై స్పందిస్తూ.. ఈ అంశంపై తమ పార్టీ వైఖరిని ఇప్పటికే వెల్లడించిందన్నారు. దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం దర్యాప్తు నివేదిక రాకముందే మంత్రులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. సింగరేణి ఎన్నికలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఆ ఎన్నికల్లో పోటీ చేయొద్దని పార్టీ ఒక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆ విషయాన్ని బాహాటంగానే ప్రకటించామని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ ఎదుగుదల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలు చేసింది కాబట్టి ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయాలని తాము పిలుపునిచ్చామని చెప్పారు.
కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాన్ని కాకుండా సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీని కార్మికులు గెలిపించుకున్నారన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి టీబీజీకేఎస్ నాయకులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీలో లేము కాబట్టే ఈ రకమైన ఫలితాలు వచ్చాయని, కానీ పోటీలో ఉండి ఓడిపోయినట్లు పలు పత్రికలు రాశాయని, పోటీ లేని వాళ్లం ఎలా ఓడిపోయారన్నది వాళ్లే ఆలోచించుకోవాలని సూచించారు.


# ముఖ్యమంత్రి వెటకారం సరికాదు

ములుగు,డిసెంబర్30
ముఖ్యమంత్రి, మంత్రుల భద్రతను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం చూస్తుందని, ముప్పును బట్టి భద్రతను కేటాయిస్తారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాన్వాయ్‌ని భద్రతకు అనుగుణంగా ఎలా, ఎక్కడ తీర్చిదిద్దాలన్నది పోలీసులు ఎప్పుడూ రహస్యంగానే ఉంచుతారని, అవసరమైనప్పుడు తీసుకొచ్చి కాన్వాయ్‌ని వినియోగిస్తారన్నారు. భద్రత విషయంలో రాజకీయ నాయకుల పాత్ర ఉండదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో తనకు ఇంత భద్రత, అంత భద్రత ఉండాలని కేసీఆర్ కోరలేదని, పోలీసులే అవసరమైనంత భద్రత కల్పించారని ప్రస్తావించారు. అయితే, దాన్ని పెద్ద అంశంగా చేసి వాహనాలను విజయవాడలో దాచిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెటకారంగా మాట్లాడడం ఆయన గౌరవాన్నే తగ్గిస్తుందని అన్నారు. సీఎం వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. కాళేశ్వరం అంశంపై స్పందిస్తూ.. ఈ అంశంపై తమ పార్టీ వైఖరిని ఇప్పటికే వెల్లడించిందన్నారు. దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం దర్యాప్తు నివేదిక రాకముందే మంత్రులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. సింగరేణి ఎన్నికలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఆ ఎన్నికల్లో పోటీ చేయొద్దని పార్టీ ఒక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆ విషయాన్ని బాహాటంగానే ప్రకటించామని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ ఎదుగుదల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలు చేసింది కాబట్టి ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయాలని తాము పిలుపునిచ్చామని చెప్పారు.
కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాన్ని కాకుండా సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీని కార్మికులు గెలిపించుకున్నారన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి టీబీజీకేఎస్ నాయకులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీలో లేము కాబట్టే ఈ రకమైన ఫలితాలు వచ్చాయని, కానీ పోటీలో ఉండి ఓడిపోయినట్లు పలు పత్రికలు రాశాయని, పోటీ లేని వాళ్లం ఎలా ఓడిపోయారన్నది వాళ్లే ఆలోచించుకోవాలని సూచించారు.

# అప్పుల ఊబిలో విద్యుత్ రంగం

(మొదటి పేజి తరువాయి)

బీటీపీఎస్‌తో వచ్చే సమస్యలు అధిగమించేందుకు..
ప్రస్తుతం బీటీపీఎస్‌తో అనేక సమస్యలు తలెత్తుతున్న క్రమంలో వాటిని అధిగమించేందుకు భవిష్యత్‌లో ఉన్నత మైన ప్రణాళికలు రూపొందిస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. బీటీపీ ఎస్‌లో సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సి ఉండగా.. సబ్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే వినియోగిస్తున్నా రని, దీంతో పర్యావర ణానికి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సమస్య లను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.
అనంతరం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. జమలాపురం ఆలయాన్ని, మామునూరు పేట చెరువు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రాలుగా



తీర్చిదిద్దుతామని, రెమిడిచర్లలో ఇండస్ట్రియల్ పార్కు నిర్మిస్తామని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో జెన్‌కో సీఎండీ సయ్యద్ అలీ ముర్తాజా రిజ్వి,
ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి కృష్ణభాస్కర్, పినపాక, వైరా ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో నాగార్జున దంపతుల భేటీ

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని నటుడు నాగార్జున తన భార్య అమల అక్కినేనితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. జూబిలీహిల్స్‌లోని సీఎం నివాసంలో నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియో నెట్టింట వైరల్ అవుతున్నాయి. రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించిన సమయంలో టాలీవుడ్ నుంచి ముందుగా చిరంజీవి అభినందనలు తెలపడంతో పాటు.. ఇటీవల స్వయంగా తన ఇంటికి వెళ్లి ఆయనని అభినందించారు. మెగాస్టార్ చిరంజీవి తర్వాత రేవంత్ రెడ్డిని నాగార్జున ఇలా మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అభినందనలు తెలియజేశారు. నవంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 7న సీఎంతో పాటు పలువురు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ రెండో సీఎంగా పదవీ బాధ్యతలు తీసుకున్న రేవంత్ రెడ్డికి అన్ని వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు ఎందరో.. సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. చిరంజీవి తర్వాత నాగార్జున.. ఇలా ఒక్కొక్కరుగా పర్సనల్‌గా రేవంత్ రెడ్డిని వీలు చూసుకుని కలిసి అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం కింగ్ నాగార్జున, అమల దంపతులు పుష్పగుచ్ఛంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# రేపు నింగిలోకి పీఎస్‌ఎల్‌వీ సీ58 రాకెట్

(మొదటి పేజి తరువాయి)

సమావేశం నిర్వహించి రిహార్సల్స్ చేసి ప్రయోగసమయాన్ని, కౌంట్‌డౌన్ సమయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆదివారం ఉదయం 8.10 గంటలకు.. అంటే ప్రయోగానికి 25 గంటల ముందు కౌంట్‌డౌన్ నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. పీఎస్‌ఎల్‌వీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 60వది కావడం విశేషం.

260 టన్నుల బరువు..
పీఎస్‌ఎల్‌వీ సీ58 రాకెట్ 44.4 మీటర్లు పొడవు కలిగి ప్రయోగ సమయంలో 260 టన్నుల బరువుంటుంది. ఈ ప్రయోగాన్ని నాలుగు దశల్లో 21.55 నిమిషాల్లో పూర్తి చేస్తారు. రాకెట్ మొదటి దశలో రెండు స్ట్రాపాన్ బూస్టర్లలో నింపిన 24.4 టన్నుల ఘన ఇంధనం, కోర్ అలోన్ దశలో నింపిన 138 టన్నుల ఘన ఇంధనంతో 109.40 సెకెండ్లను పూర్తి చేస్తారు.
రాకెట్ దూసుకెళుతున్న తరుణంలోనే 175 సెకెండ్లకు శాటిలైట్‌కు రక్షణ కవచంగా ఉన్న హీట్ షీల్డ్ విడిపోతుంది. అనంతరం 41.9 టన్నుల ద్రవ ఇంధనంతో 261.50 సెకెండ్లకు రెండో దశ, 7.66 టన్నుల ఘన ఇంధనంతో 586.26 సెకెండ్లకు మూడో దశ, 1.6 టన్నుల ద్రవ ఇంధనంతో 1258.92 సెకెండ్లకు నాలుగో దశను పూర్తిచేస్తారు. అనంతరం నాలుగో దశలో ద్రవ ఇంధన మోటార్ 1315.92 సెకెండ్లకు(21.55 నిమిషాల్లో) ఎక్స్‌ఫోశాట్ అనే ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేస్తారు. ఈ ప్రయోగంలో 469 కిలోల బరువు గల ఎక్స్‌పోశాట్ అనే ఖగోళ పరిశోధనలకు ఉపయోగపడే ఉపగ్రహాన్ని భూమికి 350 నుంచి 450 కి.మీ. ఎత్తులోని లియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు.

## రూ.166 లాటరీ టికెట్.. వచ్చిన బహుమతి.. రూ.13,339 కోట్లు

ఒక్కసారిగా ఏదైనా కలిసి వచ్చిందంటే.. లాటరీ తగిలిందని అంటుంటాం. మరి ఒక లాటరీ తగిలి మొత్తం జీవితం అసలే మాత్రం ఊహించనంతగా మారిపోతే.. ఆ ఊహే ఎంత అందంగా ఉందో అనిపిస్తుంది కదా..అలాగే అమెరికాలోని ఫ్లోరిడాలో ఓ వ్యక్తికి లాటరీ(రూ.166)లో ఏకంగా 13,339 కోట్ల రూపాయల (160 కోట్ల డాలర్ల) 'మెగా మిలియన్' లాటరీ తగిలింది.నిజానికి సెప్టెంబర్ 27నే విజేత ఎవరో తేలిపోయినా.. భద్రతా నిబంధనల మేరకు మూడు నెలల తర్వాత తాజాగా పేరును ప్రకటించారు. సాల్టయిన్ హొల్డింగ్స్ పేరిట దాని యజమాని ఈ లాటరీ టికెట్‌ను కొనుగోలు చేశారు. 'మెగా మిలియన్' లాటరీ చరిత్రలోనే ఇది అత్యధిక బహుమతి మొత్తం కావడం గమనార్హం.

# 700కిపైగా కొత్త కేసులు ఏడుగురు మృతి



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కరోనా మరోసారి విజృంభిస్తోంది. కరోనా వల్ల ఏడుగురు మృతి చెందారని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 743 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 3,997కి పెరిగింది. ఈ వైరస్ వల్ల శుక్రవారం ఒక్కరోజే కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం ఏడుగురు చనిపోయారని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. తాజా మరణాలతో కలిసి ఇప్పటివరకు కరోనా ప్రారంభం నుంచి 5,33,358 మంది వైరస్‌కి బలయ్యారు. కాగా, డిసెంబర్ 29వ తేదీన 41,797 నమూనాలను పరీక్షించినట్లు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్స్ నివేదిక పేర్కొంది. ఇక డిసెంబర్ 28వ తేదీకల్లా దేశవ్యాప్తంగా కోవిడ్ సబ్ వేరియంట్ జెఎన్.1 కేసులు 145 నమోదయ్యాయని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

# ఆసుపత్రిలో మమతా బెనర్జీ వైద్య పరీక్షలు



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలో శనివారంనాడు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండిగ్ సమయంలో ఆమె ఎడమ మోకాలికి, కుడి భుజానికి గాయాలయ్యాయి. రొటీన్ చెకప్‌లో భాగంగానే తాను ఆసుపత్రికి వచ్చానని, వైద్యులు పూర్తిగా చెక్ చేశారని మమతా బెనర్జీ తెలిపారు.కుడి భుజానికి మైనర్ సర్జరీ జరిగిందా అని మీడియా అడిగినప్పుడు "అదేమంత సీరియస్ కాదు. ఆందోళన పడవద్దు. సిలిగురి వద్ద ఐఏఎఫ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ సమయంలో సమస్య తలెత్తింది. రెండు కాళ్లు, భుజానికి గాయాలయ్యాయి. ఈరోజు పూర్తిగా వైద్యపరీక్షలు జరిపారు. ఇబ్బందేమీ లేదు. మామూలుగానే నడుస్తున్నాను. రోజూ 20,000 అడుగులు నడక సాగిస్తున్నాను" అని మమత తెలిపారు. ఆసుపత్రిలో మూడు గంటల సేపు వైద్యపరీక్షల అనంతరం మమతా బెనర్జీ తిరిగి బయలుదేరుతూ, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్నేహం కోసం ప్రార్థించు, మానవత్వం, శాంతి సాధించు...అంటూ ఠాగూర్ కవితలోని కొన్ని లైన్స్ వినిపించారు. గత సెప్టెంబర్‌లో 12 రోజుల పాటు స్పెయిన్, దుబాయ్‌లో మమతా బెనర్జీ పర్యటించినప్పుడు ఎడమ మోకాలికి మరోసారి గాయమైంది.

# ప్రాణాలతో చెలగాటం అర్హత లేని వైద్యులతో పరీక్షలు

**నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రి పై వైద్య ఆరోగ్యశాఖ కొరడా**




సంగారెడ్డి: నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రి పై వైద్యారోగ్యశాఖ అధికారులు కొరడా ఝులిపించారు. కంది మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ ధన్వంతరి ప్రైవేట్ ఆసుపత్రిలోఅర్హతలేనివైద్యులతో రోగులకు చికిత్సలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పైగా అందరూ ఎంబీబీఎస్ వైద్యులతోనే చికిత్సలు అందిస్తున్నామని, మా ఆసుపత్రికి పూర్తి స్థాయి అనుమతులు ఇవ్వాలని డాక్టర్ ఇజ్రాయెల్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అందరూ ఎంబీబీఎస్ వైద్యలతో రోగులకు మెరుగైనచికిత్సలు అందిస్తామని చెప్పి ఆ ఆసుపత్రిలో బీఏఎంఎస్ చదివిన వైద్యుడు, ఫార్మసీ, బీఏ చదివిన వారినినర్సులుగా నియమించుకుని వైద్య సేవలు అందిస్తున్నారు. కనీస అర్హతలు లేని వారితో చికిత్సలు నిర్వహిస్తూప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవడంతో డీఎంఅండ్ హెచ్గాయత్రి దేవి శుక్రవారం కందిలోని ధన్వంతరి ఆసుపత్రిని సందర్శించారు. అంతకు ముందు కూడా అక్టోబర్ నెలలో కూడా ఆసుపత్రికి వెళ్లగా ఆసుపత్రిలో అర్హతలేని బీఏఎంఎస్ డాక్టర్ జె. గజానన్ రోగులకు వైద్యం చేయడం కనిపించింది. ఆయన రోగులకు అవసరం లేకపోయిన కూడా వివిధ రకాల పరీక్షలు రాస్తున్నట్లు గుర్తించారు

అర్హత లేని వారు ఆసుపత్రిలో వైద్యసేవలు అందించవద్దని ఎంబీబీఎస్ వైద్యులను నియమించుకోవాలని సూచించిన కూడా గజానన్ తోనే వైద్యం చేయిస్తున్నారు. ఇది వరకు డా. గజానన్ అల్లోపతి వైద్యం చేయకూడదని హెచ్చరించిన కూడా మళ్ళీ అల్లోపతి వైద్యం చేస్తున్నారు. రోగులను అడ్మిట్ చేసుకొని విద్యార్హత లేని వారితో అనగా ఇంటర్ చేసిన వారితో ఫార్మసి, బీఏ చేసిన వారిలో నర్సుగా నియమించుకొని రోగులకు వైద్యం చేస్తున్నారని డీఎంఅండొచ్ గాయత్రి దేవి తెలిపారు. ఈ విధంగా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆసుపత్రిని మూసివేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు అర్హత లేని వారిలో వైద్యం చేయిస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకొని ఆసుపత్రులను మూసివేస్తామని హెచ్చరించారు.

సంగరెడ్డి జిల్లాలో ఇప్పటివరకు అనుమతులు తీసుకోకుండా ఉన్న అల్లోపతి, ఆయుష్ ఆసుపత్రులు, క్లినిక్లు జనవరి 10వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని నిబందనల ప్రకారం ఆసుపత్రులు, క్లినిక్లను నడుపుకోవాలని హెచ్చరించారు. ఆసుపత్రిని తనిఖీ చేసిన వారిలో గాయత్రి దేవితో పాటు డెమో యం.ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వి. రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్ కు గుండెపోటు..

**డ్రైవింగ్ సీటులోనే కన్నుమూసిన డ్రైవర్**



ఓ కారు డ్రైవర్ డ్రైవిగ్ చేస్తుండగా గుండెపోటుకు గురై కన్నుమూసిన ఘటన హైదరాబాద్ లో చోటుచేసుకుంది. ప్రయాణికుడిని పికప్ చేసుకోవడానికి వెళుతుండగా డ్రైవర్ గుండెపోటుతో చనిపోయాడు. నగరంలోని చాంద్రాయణగుట్టలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బడంగ్ పేట్ కు చెందిన జె.ధనుంజయ్ (41) ఓ ప్రైవేటు ట్రావెల్స్ లో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య పదేళ్ల కూతురు, ఎనిమిదేళ్ల కొడుకు ఉన్నారు.రోజూలాగే డ్యూటీకి బయలుదేరిన ధనుంజయ్.. ట్రావెల్స్ ఆఫీసుకు చేరుకున్నాడు. పాతబస్తీ లాల్ దర్వాజ ప్రాంతంలో ఓ ప్రయాణికుడిని పికప్ చేసుకోవడానికి కారు తీసుకుని వెళ్లాడు. నల్లవాగు సమీపంలోకి చేరుకున్న తర్వాత ధనుంజయ్ అస్వస్థతకు గురయ్యాడు. గుండె నొప్పిగా అనిపించడంతో ధోబీఘాట్ వద్ద కారును పక్కకు ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే, కారును నియంత్రించలేకపోయాడు. దీంతో కారు డివైడర్ పైకెక్కి ఆగిపోయింది. మిగతా వాహనదారులు వచ్చి చూసేసరికి ధనుంజయ్ స్టీరింగ్ పై తలవాల్చేసి కనిపించాడు. స్థానికులతో కలిసి పోలీసులు ధనుంజయ్ ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే ధనుంజయ్ చనిపోయాడని వైద్యులు తెలిపారు.

# 25 813 కోట్ల పెట్టుబడులు

## – 56, 171 ఉద్యోగాలు

న్యూఢిల్లీ: ఫార్మా రంగానికి ఉద్దేశించిన ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎస్ఐ) కింద రూ. 25,813 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి. కొత్తగా 56,171 ఉద్యోగాల కల్పన జరిగింది. కేంద్ర ఫార్మా విభాగం (డీవోపీ) వార్షిక సమీక్షలో ఈ విషయాలు వెల్లడించింది. స్కీముకు ఎంపికైన సంస్థలు రూ. 1,16,121 కోట్ల మేర విక్రయించినట్లు డీవోపీ తెలిపింది. దేశీయంగా ఔషధాల తయారీని మరింతగా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మా పీఎల్ఐ స్కీము? ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. 2020–2021 నుంచి 2028%-- %2029 మధ్య కాలంలో ఇది అమల్లో ఉంటుంది. ఈ పథకం కింద 55 సంస్థల దరఖాస్తులు ఆమోదం పొందాయి.నాణ్యమైన ఔషధాలను అందుబాటు ధరలో అందించేందుకు తలపెట్టిన 'ప్రధాన మంత్రి భారతీయ జనఔషధి పరియోజన' కింద ఈ ఏడాది 10,000 రిటైల్ అవుట్లెట్స్ ప్రారంభించాలన్న లక్ష్యం కూడా డీవోపీ పూర్తయినట్లు పేర్కొంది. పీఎంబీజేపీ కింద 1,965 ఔషధాలు, 293 సర్జికల్ పరికరాలు ఉన్నాయి.

# వరంగల్‌లో కొవిడ్ కలకలం..

**ఎంజీఎంలో ఆరుగురు చిన్నారులకు కొవిడ్..!**



వరంగల్ జిల్లా కేంద్రంలో కరోనా కలకలం సృష్టిస్తున్నది. వరంగల్ ఎంజీఎంలో ఆరుగురు చిన్నారులకు కరోనా నిర్ధారణ అయ్యింది. దీంతో ఎంజీఎంలోని పిల్లల వార్డులో 20 పడకలతో ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేశారు. ఆయా చిన్నారులకు ప్రత్యేక వార్డులో చికిత్స అందజేస్తున్నారు. నగరానికి చెందిన ఆరుగురు చిన్నారులకు కొవిడ్ లక్షణాలు కనిపించాయి. దీంతో కాకతీయ మెడికల్ కాలేజీలోని వైరాలజీ ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా.. చిన్నారులకు కొవిడ్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. ఇటీవల నీలోఫర్ ఆసుపత్రిలో ముగ్గురు చిన్నారులకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. అయితే, కరోనా మహమ్మారి మళ్లీ కలవరానికి గురి చేస్తున్నది. ఇటీవల రాష్ట్రంలో మళ్లీ కేసులు పెరుగుతున్నాయి. అయితే, ఇందులో చిన్నారులు సైతం ఉండడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నాయి.

# నిద్రలేమి రాత్రులు గడుపుతున్నారా...

**మహిళల్లో అందుకు కారణం ఇదే..**

పొద్దస్తమానం పనిలో నిమగ్నమై అలసి పోతారు. రాత్రికి ప్రశాంతంగా నిద్రపోవాలని అనుకుంటారు. కానీ ఎంతకీ నిద్రపట్టదు. ఏవేవో ఆలోచనలు చుట్టుముడుతుంటాయి. ముఖ్యంగా మహిళల్లో ఇటువంటి నిద్రలేమి సమస్యలు ఈ మధ్య అధికం అవుతున్నాయి. అందుకు ప్రత్యేక కారణాలు ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు. వాస్తవానికి నిద్ర అనేది అందరికీ ఒకే విధంగా ఉండదు. కొందరు బెడ్పై లేదా నేలపై ఇలా వాలగానే అలా నిద్రపోతుంటారు. మరికొందరు నిద్రలోకి జారుకోవడానికి అవస్థలు పడుతుంటారు. ఇందుకు ఆరోగ్యపరమైన కారణాలు ఉండవచ్చు. ముఖ్యంగా ప్రీమెన్స్ట్రువల్ సింద్రోమ్ ప్రీమెనువల్ డిస్పోరిక్ డిజార్డర్ వంటి రుతుక్రమ పరిస్థితులవల్ల మహిళల్లో నిద్రలేమి సమస్యలు, స్లీప్ డిజార్డర్స్ వంటివి తలెత్తుతుంటాయి. దీంతో రాత్రిపూట కంటిమీద కునుకు కరువవుతుంది .బాధితులు పీరియడ్ టైంలో నిద్రపోయేందుకు ఇబ్బంది పడటమే కాకుండా ఎక్కువగా స్ట్రెస్కు గురవుతుంటారు. ఇక ప్రెగ్నెన్సీ సమయంలోనూ కొందరికి నిద్రపట్టదు. కాళ్లు తిమ్మిరి పట్టడం, ఎక్కువసార్లు యూరిన్కు వెళ్లాల్సి రావడం కూడా ఇందుకు కొంత కారణం అవుతుంటాయి. మరో కారణం ఏంటంటే.. పెరిమెనోపాజ్ దశ.. ఈ స్టేజ్లో ఉన్న స్త్రీలకు సరిగ్గా నిద్రపట్టని పరిస్థితులు తరచూ తలెత్తుతుంటాయి. రాత్రిపూట శరీరం చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇక గర్భవతులైన మహిళలకు కూడా ప్రసవానంతరం నిద్రపట్టని పరిస్థితులు ఎదురవుతుంటాయి. పిల్లల



ఏడుపు, శారీరకంగా వచ్చే మార్పులు, హార్మోన్ల అసమతుల్యత ఇందుకు కారణం కావచ్చు. అయితే ఈ సమస్యలన్నీ కొంతకాలానికి సర్దుకుంటాయి. మరీ ఎక్కువకాలం నిద్రలేమి సమస్య కొనసాగుతుంటే గనుక బాధితులు తగిన ట్రీట్మెంట్ తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# సీఎం జగన్ తోనే రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధ్యం...డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 30. జనవాహిణి న్యూస్.
సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి డిప్యూటీ సీఎం అంజాద్ బాష, డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికారత యాత్ర సందర్భంగా నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ కాన్ఫిరెన్స్ హాల్ నందు ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి అధ్యక్యతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి డిప్యూటీ సీఎం అంజాద్ బాష, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నంద్యాల జిల్లా వై ఎస్సార్ సీపీ సమన్వయ కర్త ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు హబిబుల్లా, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆప్కోడైరెక్టర్ సుబ్బరాయుడు, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు అయ్యాయని, కానీ ఇప్పటి వరకు సామాజిక సాధికారత అన్నది ఒక నినాదంగానే మిగిపోయిందన్నారు. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో సామాజిక సాధికారతను ఒక విధానంగా మార్చి చూపారని తెలిపారు. చరిత్రలో మహామహులు, గొప్పగొప్ప నాయకులు సామాజిక సాధికారతకోసం ఎంతగా శ్రమించారో, ఉద్యమాలు చేశారో చరిత్రలో చదువుకున్నామని, గాంధీ, డా.అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శాలుగా చేసుకుని జగన్ మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. సామాజిక సాధికారత సాధించే దిశలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వేసిన ముందడుగులు సామాన్యమైనవి కావని, ఓ సామాజిక విప్లవాన్నే తీసుకొచ్చాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు విద్యా సాధికారత, సామాజిక సాధికారత, రాజకీయ సాధికారత అందించారన్నారు. విద్యా సాధికారతకు ఎంతో కృషి చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న గోరు ముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ దీవెన, వంటి అనేక పథకాలను అందించారని పేర్కొన్నారు. నవరత్నాలను అమలు చేసి సంక్షేమ పథకాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆర్థిక స్థాయిని పెంచారని తెలిపారు. కుల, మత, పార్టీలకు, ప్రాంతాలకతీతంగా, పారదర్శకతతో సంక్షేమపథకాలు గడపగడపకు చేరేలా చేశారని చెప్పారు. మహిళల స్వావలంబన కోసం జగనన్న అనేక పథకాలు తీసుకొచ్చారని, అన్నింటా వారికి యాభై శాతం భాగస్వామ్యం కల్పించారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సాధికారతకు నిదర్శనం అని వీటన్నిటిని ప్రజలకు తెలిపేందుకు సామాజిక సాధికార బస్సుయాత్ర చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సామాజిక సాధికారత బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు వైఎస్సార్ ప్రభుత్వానికి, జగన్ మోహన్ రెడ్డి కి అండగా నిలవాలని కోరారు. నంద్యాలలో ఎంఎల్ఏ శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ పేదవారికి ఇళ్ళు పంపిణీ చేసేందుకు వైఎస్సార్ ప్రభుత్వం ముందుకు వస్తే టిడిపి నాయకులు కోర్టులకు వెళ్తూ అడ్డు తగులుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రత్యక్షంగా వారి ఖాతాల్లోకి నగదు అందేలా చేశారన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్నా పేదలకు చేసింది ఏమీలేదన్నారు. పేదవారి సంక్షేమానికి తపనపడే మనసున్న నాయకుడు మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. గాంధీ, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి సామాజిక సాధికారత అందించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుతో కలిసి వచ్చే పత్రికలు, చానల్స్, పవన్ లాంటి వారందరికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని, తరిమి కొట్టాలని, ఓటు పేదవానికి ఆయుధం వంటిదన్నారు. 175 స్థానాల్లో విజయం సాధించాలని అందుకు ప్రజల మద్దతు సహకారం, ఓట్లను వేసి గెలిపించాని పిలుపు నిచ్చారు.



## ప్లాస్టిక్ వినియోగం వద్దు

### వన్య ప్రాణుల సంరక్షణ ముద్దు

జనవరి ఒకటి నుండి ప్లాస్టిక్ వస్తువులు నిషేధం...

ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే ?2,000 ఫైన్...




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 30. జనవాహిణి న్యూస్.
ప్లాస్టిక్ వస్తువులు వద్దు, వన్యప్రాణుల సంరక్షణ ముద్దు అని అటవీ సంరక్షణాధికారి నంద్యాల వారు అన్నారు. ఫీల్డ్ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, నంద్యాల వారి పరిధిలోని నాగార్జున సాగర్ శ్రీశైలము టైగర్ రిజర్వ్ ప్రాంతములో సందర్శించు యావన్మంది ప్రజలకు,ప్రయాణికులకు మరియు భక్తులకు తెలియజేయునది ఏమనగా జనవరి ఒకటవ తేదీ నుండి ఈ ప్రాంతాలలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాస్ మరియు ఇతర ప్లాస్టిక్ ఆధార వినియోగ వస్తువులను కేంద్ర ప్రభుత్వ సూచనలు మరియు నాగార్జున సాగర్ శ్రీశైలము టైగర్ రిజర్వ్ ఈకో సెన్సిటివ్ జోన్ నోటిఫికేషన్ 2021 ప్రకారం పూర్తిగా నిషేధించి ప్లాస్టిక్ ఫ్రీ జోన్ నిర్ణయించడమైనది. కావున నాగార్జున సాగర్ శ్రీశైలము టైగర్ రిజర్వ్ మరియు ఇతర ఎన్ క్లోజర్ నందు ప్లాస్టిక్ బదులుగా పేపర్ బ్యాగ్స్, జూట్ బ్యాగ్స్ వినియోగించవలసిందిగా కోరడమైనది. సదరు ఆదేశాలను ఉల్లంఘించిన యెడల చట్ట ప్రకారం అపరాధ రుసుము క్రింద రూ.2000/- జరిమానను తగు రశీదు ద్వారా విధించబడును. కావున ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రకృతిని మరియు వన్యప్రాణుల సంరక్షణలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి అటవీ మరియు వన్యప్రాణుల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించగలరని కోరడమైనది.

## రైస్ మిల్ యజమానులతో సమీక్ష

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



కామారెడ్డి, డిసెంబర్ 30 జనవాహిణి రైస్ మిల్లర్లు తమ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్ యజమానులతో సమీక్ష నిర్వహించారు.
జనవరి 7 వరకు తమ లక్ష్యాలను పూర్తి చేయని రైస్ మిల్లు యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ అభిషేక్ సింగ్, జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, రైస్ మిల్లు యజమానులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ల సేవలకు ల్యాప్టాప్‌లు

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 30. జనవాహిణి న్యూస్.ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో తాసిల్దారులు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారి సేవలు మరింత విస్తృత పరిచేందుకు ల్యాప్టాప్ లు పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అధికారుల సమీక్ష అనంతరం తాసిల్దారుల సేవలను గుర్తించి నూతన సంవత్సర కానుకగా అన్ని మండలాల తాసిల్దార్లకు జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు ల్యాప్టాప్ లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటైనప్పటి నుండి వసతులు, సిబ్బంది కొరత ఉన్నప్పటికీ తాసిల్దార్లు ప్రజలకు సర్వీసులు అందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులను నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేయడంతో పాటు ప్రముఖుల పర్యటనలకు అత్యవసర సేవలు అందించడంలో కూడా రెవెన్యూ అధికారుల పాత్ర కీలకమైందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తాసిల్దార్ లు మరిన్ని సేవలు ప్రజలు మెచ్చే రీతిలో అందించేందుకు ప్రతి మండల తాసిల్దార్ కు ల్యాప్టాప్ లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, దాసు అన్ని మండలాల తహశీల్దార్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి



కామారెడ్డి డిసెంబర్ 30 జనవాహిణి నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో వినోదం విషాదంగా మారకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ కోరారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ, బైకులను షేక్ డ్రైవింగ్ చేస్తూ, తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా,
డీజే లు పెట్టి డ్యాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ ఆస్తులను కానీ,ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, అసభ్య ఫొటో లు,
అసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఒక్క రోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని కోరారు. వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 30. జనవాహిణి న్యూస్. వచ్చే సంవత్సరం జనవరి 1వ తేదీ నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




కామారెడ్డి డిసెంబర్ 30 జనవాహిణి
ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న అభయహస్తం ఆరు గ్యారంటీలు అర్హత గల ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోనేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి, లింగాపూర్, తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కుటుంబ సభ్యులు ఎవరైనా ఆధార్, రేషన్ కార్డు చూపించి , దరఖాస్తు ఫారం తీసుకొని నింపి ఇవ్వాలని తెలిపారు. ఎంపీడీవోలు గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తు ఫారాలు అందజేయాలని చెప్పారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను సూచించారు. అర్హత గల ప్రతి కుటుంబం దరఖాస్తు చూసుకునేలా చూడాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం !

ఈ ఏడాది కూడా ముగించేస్తున్నాం. ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం. ఈ యేడు పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. అయోధ్యలో రామాలయం పూర్తి చేసుకుని సంబాలు చేసుకోబోతున్నాం. ఇకపోతే.. దేశంలో పెద్దగా మాయలు, మంత్రాలు జరగేలదు. యధారాజా తథా ప్రజా అన్నచందంగా సాగింది. దేశం పెద్దగా ఏ రంగంలోనూ అభివృద్ధిని చూడలేదు. అయితే ధరలదాడి ఈ యేడాది కూడా సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేసింది. బియ్యం , కూరగాయలు, ఉల్లిపాయల ధరలు అమాంతంగా పెరిగాయి. ధలను కంట్రోల్ చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. ఓ వైపు కుప్పలు తెప్పలుగా ధాన్యం పండుతున్నా...ధరలుమాత్రం అందుబాటులో లేకపోవడం పాలకుల వైఫల్యాలకు పరాకాష్టగా మిగిలింది. పెట్రోల్ గ్యాస్, వంటనూనెల ధరలు దిగిరాలేదు. వ్యవసాయ చట్టాలు రద్దయినా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. దేశంలో వనరులున్నా వాటిని ఉపయోగించుకోవడంలో విఫలం అవుతూనే ఉన్నాం. దిగుమతుల కారణంగా



దేశంలో ధరలు తాండవిస్తున్నాయి. రూపాయి మారకం విలువ భారీగా పెరిగింది. దీంతో అమెరికాకు వెళ్లి చదవాలనుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇకపోతే నిరుద్యోగం బాగా పెరిగింది. బిజెపి రాజకీయంగా బలపడింది. కాంగ్ఎస్‌లో మాత్రం కొత్త ఆశలు పుట్టుకు వస్తున్నాయి. కా÷–పోట్లకు బాగా కలసివస్తోంది. ఒక్కో సంస్థ వారి ఖాతాల్లో చేరుతోంది. ఆదానీ, అంబానీల సంపద అనూహ్యంగా పెరిగింది. ప్రజల సగటు ఆదాయం పడిపోయింది. ధరలను అదుపుచేసే విషయంలో ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. విద్యా, వైద్య రంగం ఖరీదైన సరకుగా మారింది. అలాగే మాటలగారడీతో మభ్య పెడుతున్న ప్రధాని మోడీపైనా ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. పదేళ్లలో మోదీ సర్కార్ సాధించిన అభివృద్ధిపై ఇప్పటికే చాలా చర్చ జరిగింది. స్మార్ట్ సిటీలనుంచి మేక్ ఇన్ ఇండియాల వరకూ, అవినీతి నుంచి నల్లధనం నిర్మూలన వరకూ, అచ్చేదిన్ నుంచి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ వంటి నినాదాల వరకూ మోదీ అద్భుత ఫలితాలు సాధించి ఉంటే గనుక దేశ పరిస్థితులు మరోలా ఉండేవి. ఇవన్నీ పోయి ఇప్పుడు ఆత్మనిర్భరభారత్ నినాదం వచ్చింది. నినాదాలే తప్ప జనానికి ఒరిగేదేమీ కనిపించడం లేదు. మోడీ నినాదాలపైనా ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లుతోంది. విపక్షపార్టీలన్నీ జతకట్టి ముందుకు సాగినా ఏమీ చేయలేని పరిస్థితికి మోడీ ఎదిగిపోయారు. ఇప్పటికిప్పుడు మోదీ స్థానంలో బిజెపి నుంచి వివిధ పక్షాలు ఆమోదించగలిగిన మరో ప్రత్యామ్నాయ నేత రంగంలోకి వస్తారనే ఆశలులేవు. మోదీ వైఖరి, స్వభావం, కక్షసాధింపు ధోరణి వల్ల ప్రతిపక్షాలే కాదు, స్వపక్షాలు కూడా ఆయనను వ్యక్తిగతంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడింది. మోడీ తీసుకున్న నోట్లరద్దు, జిఎస్టీ నిర్ణయాల వల్ల కలిగిన దుష్పరిణా మాలను ప్రజలు ఇంకా అనుభవిస్తుంటే, దాంతో దేశానికి మేలు జరిగిందననే బూటకపు ప్రచారం చేసుకుంటున్నారు. ఇది కూడా ప్రజల్లోనే కాకుండా స్వపక్షంలోనూ వ్యతిరేకత వస్తోంది. అలాగే విపక్షాల్లో అనైక్యత కూడా మోడీకి కలసి వస్తోంది. అలాగే అవి పాలిస్తున్న రాష్ట్రాల్లో కూడా పెద్దగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి కానరా వడం లేదు. తెలుగు డబ్బుల పందేరంలో ఆయా రాష్ట్రాల సిఎంలు ఆరితేరారు. ఓట్లను కొల్లగొట్టే మాయజిత్తులపైనే రాజకీయాలు నడుస్తున్నాయి తప్ప అభివృద్ధికి కానరావడం లేదు. కనీసం రోడ్లను కూడా వేయలేని దౌర్భాగ్యంలో ఎపి ప్రభుత్వ పాలకులు ఉన్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ నాయకులు విఫలం కావడం వల్లనే దేశం ఎప్పుడూ అస్థిరంగా మారుతోంది. అత్యధిక మెజారిటీతో బిజెపిని ప్రజలు రెండుసార్లు ఎన్నుకున్నప్పటికీ దేశంలో స్థిరత్వం సాధించడంలో, వివిధ రాష్ట్రాలను, ముఖ్యమంత్రులను, మెప్పించడంలో, అందరికీ ప్రయోజనకరమైన విధానాలను అమలు చేయడంలో మోడీ విఫలం అయ్యారు. ముఖ్యంగా దేశాన్ని ఒకే త్రాటిపైకి తేవడంలో సఫలం కాలేకపోతున్నారు. అందుకు కావల్సిన సామరస్య దృక్పథాన్ని అనుసరించే బదులు ఆధిపత్య ధోరణిని అనుసరిస్తున్నారు. అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులను నాశనం చేయడం లక్ష్యంగా పనులు చేస్తున్నారు. ఉమ్మడి కార్యక్రమం ద్వారా, ఒకే ఎన్నికల గుర్తింపు ద్వారా, ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలన్న సంకల్పం కూడా కానరావడం లేదు.

# బురద జల్లడం ఆపి..హామీలు కొనసాగించాలి

## మేం చేసిన మంచి పనులను ఆదరించాలి



నిజామాబాద్,డిసెంబర్ 30తెలంగాణ వ్యవసాయ విధానం, వ్యవసాయ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, కాళేశ్వరంతో ప్రయోజనాలను తక్కువ చేసిచూపడం సరికాదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఆస్తులను పెంచి ఇచ్చిన గనత కెసిఆర్‌దని అన్నారు.వ్యవసాయాభివృద్ధిపై కెసిఆర్‌కు ఉన్న విజన్ మరెవరకీ లేదన్నారు. అందుకు తెలంగాణ వ్యవసాయాభివృద్ధి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. దేశంలో నీటినరులు, అద్భుతమైన సారవంతమైన నేలలు ఉన్నాయని, వాటిలో బంగారు పంటలు పండించ వచ్చన్నారు. కానీ కెసిఆర్ లాంటి దమ్మున్న లీడర్ మాత్రమే అది చేయగలడని తెలంగాణలో నిరూపించారని అన్నారు. తెలంగాణలో నీటివనరులను సక్రమంగా వినయోగించడంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా కృషి చేసిందన్నారు. మిషన్ కాకతీయతో గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి జరిగిందన్నారు. చెక్‌డ్యామ్‌లతో నీటికి అడ్డుకట్ట వేసారని అన్నారు. ఇంకా జరగాల్సిన అనేక ప్రాజెక్టులు పూర్తిదశలో ఉన్నాయన్నారు. అయితే కొత్త ప్రబుత్వం కేవలం అభివృవ్ధిని మాత్రమే గుర్తించాలని అన్నారు. కక్షసాధింపు ధోరణి సరికాదాని అన్నాఉ. కాళేశ్వరం కావచ్చు..మిషన్ భగీరథ కావచ్చు..చేసిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు సరికాదన్నారు. ఇవన్నీకూడా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చేవే అని అన్నారు. నీటివనరులను సక్రమ వినియోగం విషయంలో బిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్లిందని అన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం రైతులకు వరం లాంటిదని అన్నారు. అలాగే రైతులు ఏ కారణం చేత మరణించినా అండగా నిలిచేలా రైతుబీమా కొనసాగిన్నారు. దేశవ్యాప్తంగా దీనిని అమలు చేస్తే రైతులకు భరోసా దక్కుతుందన్నారు. ఇంత గొప్ప పథకం ద్వారా లబ్దిపొందుతున్న తెలంగాణ రైతులు కెసిఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. నీటితీరువాను రద్దు చేయడం కూడా తెలంగాణలో మాత్రమే జరిగిందన్నారు. సమగ్ర నీటి విధానం అమలయితే దేశంలోని రైతులు ప్రపంచానికి అన్నం పెడతారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల కష్టాలను తీర్చే దిశగా పని చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానాల మేరకు నడుచుకునే మక్కు ఉందని అయితే

బురదజల్లే ప్రయత్నాలు సరికాదన్నారు. తమకన్నా గొప్పగా చేసి ప్రజలతో భేష్ అనిపించుకోవాలని వేముల సూచించారు. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలనే ఆలోచన ఎవరికీ రాలేదు. కేసీఆర్‌కు అంతటి గొప్ప ఆలోచన వచ్చిందన్నారు. దీనిని కాపీకొట్టిన మోడీ కూడా పిఎం కిసాన్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, పుష్కలమైన సాగునీరు, మద్దతు ధరకు పంటల కొనుగోలు, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ ఇలా అన్నీ కేవలం తెలంగాణలో మాత్రమే అమలయిన కార్యక్రమాలన్నారు. కెసిఆర్ దూరదృష్టితో నీటివనరులను అభివృద్ధి చేయడంతో భూగర్భ జలాలలు కూడా బాగా పెరిగాయన్నారు. తెలంగాణ మాడల్‌ను దేశానికి పరిచయం చేసిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకు సాగాలని, ముందు వాటి సంగతి చూడాలని అన్నారు. మరింతగా అభివృద్ధి, సంక్షేమం చేసి చూపాలన్నారు. తాము చేసిన మంచి పనులను కొనసాగిస్తే మంచిదన్నారు.

# స్వార్థచింతన అనారోగ్య హేతువు

తిరుమల,డిసెంబర్30: స్వార్థం ఎంతటివారినైనా నీచస్థితికి చేరుస్తుంది. తమ ఆలోచనా శక్తిని దెబ్తీస్తుంది. ఉచ్ఛనీచాలు లేకుండా చేస్తుంది. ఇది మానవుడిలో పశుప్రవృత్తిని పెంచేలా చేస్తుంది. తనకు..తనవారికి మాత్రమే కావాలనే ధోరణి వాంఛనీయం కాదు. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం.

నిస్వార్థంగా చేసే పని కుటుంబానికి, సమాజానికి మేలు చేస్తుంది. స్వార్థ చింతన మనలను అథఃపాతాళానికి తొక్కి వేస్తుందని పురాణాల్లో ఎన్నో పాత్రల ద్వారా మనం తెలుసుకోవచ్చు. వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతి మించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళు ్తుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు. తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలుపె ట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లిదండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజానాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు. కేవలం తన స్వార్థం కోసం ఆత్మీయులను కూడా చంపాలన్న యోచన ఎంత అమానుషమో భాగవతం చెబుతుంది. పరమ స్వార్థపరుడు కనుకనే కంసుడు యదువంశీయులతో వైరం పెంచుకొని ఇతర రాక్షస రాజులు, బాణుడు, భౌముడు, జరాసంధుడు మొదలైన వారి సాయంతో వారితో కయ్యం కొనసాగిస్తూ వచ్చాడు. శ్రీమహావిష్ణువే మరోచోట పుట్టి పెరుగుతున్నాడన్న సమాచారం తెలియగానే.. ప్రలంబుడు,

బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు, అరిషుడు, ద్వివిదుడు, పూతన, కేశి, ధేనుకుడు మొదలైనవారిని ప్రయోగించడం అతనిలోని క్రూరత్వానికి పరాకాష్ట. అతడి స్వార్థమే అతడి సర్వనాశనానికి దారి తీసింది.

# భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి

## ఆయన పేరుమీదే అంతరిక్ష పరిశోధనా కేంద్రం – వర్దంతి సందర్భంగా సంస్మరణ

ముంబై,డిసెంబర్30 భారత అంతరిక్ష పరిశోధనకు మూల పురుషుడు విక్రమ్ సారాబాయి. అందుకే ఈయన పేరుమీద అంటే విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం. ఇది భారత ఉపగ్రహ కార్యక్రమానికి చెందిన అంతరిక్ష వాహనాలు శాటిలైట్స్‌ను తయారు చేస్తుంది. ఈ కేంద్రం కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉంది. ఈ కేంద్రం 1962 లో తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషనుగా మొదలైంది. 1971 డిసెంబరు 30న భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడైన డా. విక్రం సారాభాయ్ మరణం తర్వాత, ఈ కేంద్రానికి ఆయన పేరు పెట్టారు. ఈ కేంద్రంలోనే సౌండింగు రాకెట్లు, రోహిణి, మేనక లాంచర్లు, ఎస్సెల్వీ, ఏఎస్సెల్వీ, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్ 3 మొదలైన వాహక నౌకల రూపకల్పన కేంద్రమిది.

విక్రమ్ సారాభాయి గత 1919 ఆగస్టు 12వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జన్మించారు. వారి కుటుంబం ధనవంతులైన వ్యాపారస్తుల కుటుంబం. ఆయన తండ్రి అంబాలాల్ సారాభాయ్ అక్కడ పేరు పొందిన పారిశ్రామికవేత్త. ఆయనకు అక్కడ ఎన్నో మిల్లులు ఉండేవి. అంబాలాల్, సరళా దేవి దంపతులకు కలిగిన ఎనిమిది మంది సంతానంలో విక్రం సారాభాయ్ ఒకడు. తన ఎనిమిది మంది పిల్లలను చదివించడానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియు జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం

చేశారు. అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్... తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్... బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారు. తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1945వ సంవత్సరంలో తిరిగి కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు..

. భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు. 'భారత అంతరిక్ష రంగ పితామహుడు'గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్థవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కా–ానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పి, ఆ దిశగా కృషి చేసిన సారాభాయ్ 1971, డిసెంబరు 30వ తేదీన పరమపదించారు.

# విప్లవ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు

## నిర్మాత, దర్శకుడు,నటుడు ఆర్.నారాయణ మూర్తి

## నేడు ఆయన జన్మదినం

విజయవాడ,డిసెంబర్30: పీపుల్స్ స్టార్, విప్లవ సినిమాల నిర్మాత, దర్శకుడు,గొప్ప నటుడిగా సుపరిచితుడైన ఆర్. నారాయణ మూర్తి సన్మదినం నేడు. సినిమాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటుడు ఆయన తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలంలోని మల్లంపేట గ్రామంలో ఒక పేదరైతు కుటుంబంలో డిసెంబర్ 31, 1953లో జన్మించాడు.అమ్మ పేరు రెడ్డి చిట్టెమ్మ, నాన్న పేరు రెడ్డి చిన్నయ్య నాయడు. వీరిది అతి సాధారణ రైతు కుటుంబం. రౌతులపూడిలో 5వ తరగతి వరకు చదివాడు. రౌతులపూడిలో ఒక సినిమా థియేటర్ ఉండేది. చిన్నతనం నుండి సినిమాలలో ఆసక్తితో ఎన్టీయార్, నాగేశ్వరరావుల సినిమాలు చూసి, విరామ సమయంలో వారిని అనుకరించేవాడు. అక్కడే తన నటనా జీవితానికి పునాది పడిందని చెప్పుకున్నాడు. శంఖవరంలో ఉన్నత పాఠశాలలో చేరాడు. అక్కడే నారాయణమూర్తికి సామాజిక స్పృహ కలిగింది. సామాన్య ప్రజలకు జరిగే అన్యాయాలను గమనించి, విప్లవ ఉద్యమాలవైపు ఆకర్షితుడయ్యాడు. పెద్దాపురంశ్రీ రాజ వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ జగపతి బహద్దర్ మహారాణి కళాశాలలో బి.ఏ చదవడానికి చేరాడు. అక్కడ రాజకీయాలతో ప్రభావితుడై, సినిమాలు, రాజకీయాలు, సామాజిక బాధ్యత అనే మూడు వ్యాసంగాలపై ఇష్టాన్ని ఏర్పరచుకున్నాడు. కళాశాల ఈయన విద్యార్థిసంఘానికి అధ్యక్షుడిగానే కాకుండా కళాశాల లలిత కళల విభాగానికి కార్యదర్శిగా కూడా

ఉన్నాడు. అంతేకాక తను ఉంటున్న ప్రభుత్వ హాస్టలు విద్యార్థి అధ్యక్షునిగానూ, పేద విద్యార్థుల నిధి సంఘానికి కార్యదర్శి గానూ పనిచేశాడు. స్థానిక రిక్షా కార్మికులు ఈయనను మద్దతుకోసం సంప్రదించేవారు. నారాయణమూర్తి పట్టణ రిక్షాసంఘం అధ్యక్షుడుగా కూడా ఉన్నాడు. ఎమ్జ్గ÷న్సీ కాలంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నందు వలన పోలీసులు ఈయన్ను తీసుకునివెళ్ళి విచారణ కూడా చేశారు. అంతేకాక నారాయణమూర్తి సినిమా నటి మంజులతో ఒక ప్రదర్శన ఏర్పాటు చేయించి నూతన కళాశాల నిర్మాణానికి నిధుల సేకరణ ప్రారంభించాడు. అప్పట్లో బీహార్లో వరదసహాయానికి తగిన విధంగా తోడ్పాడ్డాడు. సహవిద్యార్థులు నారాయణమూర్తిని కాలేజీ అన్నగా వ్యవహరించేవారు. ఇతడిలోని కళాతృష్ణని ఎలా కనిపెట్ట గలిగారో కానీ పరిచయం కాగానే రమేష్ బాబు హీరోగా ఆయన తీస్తున్న నీడ చిత్రంలో ఇతడికి ప్రాధాన్యత ఉన్న వేషాన్నిచ్చారు. ఆ సినిమాలో నారాయణమూర్తి కొంత ప్రాధాన్యత ఉన్న నక్సలైటు పాత్ర లభించింది. సినిమా బాగా విజయవంతమై, నారాయణమూర్తి మద్రాసులోని చోళ హోటల్లో కరుణానిధి చేతులపై వంద రోజుల షీల్డు అందుకున్నాడు. ఆ తరువాత దాసరి, రామానాయుడు, జ్యోతి శేఖరబాబు వంటి దర్శకుల ప్రోత్సాహంతో అనేక సినిమాలలో సహాయపాత్రలలో నటించాడు. దాసరి నారాయణరావు దర్శకత్వంలో నారాయణమూర్తి పూర్తిస్థాయి హీరోగా సంగీత అనే సినిమా తీశాడు. ఈ చిత్రాన్ని పూర్ణాపిక్చర్స్ పతాకంపై హరగోపాల్ నిర్మించాడు. అందులో రెండు పాటలను ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాడాడు. చిత్రం ఒక మోస్తరు విజయం సాధించి 50 రోజులపాటు ఆడింది. అయితే ఆ తర్వాత హీరోగా అవకాశాలు రాలేదు, చిన్నవేషాలకు కూడా తీసుకోక బాగా కష్టాలను ఎదుర్కొన్నాడు. తిండికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలోనే హీరో అవ్వాలంటే మొదట దర్శకునిగా నిలదొక్కుకోవాలని అనుకున్నాడు.దర్శకునిగా పూర్వానుభవం లేకపోవటం వలన, ఎవరూ సినిమా తీసే అవకాశం ఇవ్వలేదు. షూటింగులు ఉన్నప్పుడల్లా దాసరి పనితీరును గమనిస్తూ ఉండేవాడు. దర్శకునిగా తనకు తాను అవకాశమిచ్చుకోవటానికి తనే నిర్మాత అయితే కానీ కుదరదని గ్రహించి, స్నేహితులకు తన ఆశయం తెలియజేయగా, వాళ్లు కొంతమంది నారాయణమూర్తి సినిమా నిర్మించడానికి సహాయం చేశారు. అందుకే తన బ్యానరుకు 'స్నేహ చిత్ర' అని పేరు పెట్టుకున్నాడు. భారత–రష్యా స్నేహ కరచాలనాన్ని చిహ్నంగా ఎంచుకున్నాడు. నారాయణమూర్తి నిర్మాత, దర్శకుడిగా తన మొదటి సినిమా అర్ధరాత్రి స్వతంత్రం చిత్రీకరణను 1984 జూన్ 10న రంపచోడవరంలో ప్రారంభించాడు. ఆ సినిమా పదహారున్నర లక్షల పెట్టుబడితో పూర్తయింది. సెన్సారుతో వచ్చిన చిక్కులను కొంతమంది వ్యక్తుల సహకారంతో అధిగమించి సినిమాను 1986, నవంబరు 6, టి.కృష్ణ వర్ధంతి రోజున విడుదల చేశాడు. ఆ సినిమాలోనారాయణమూర్తి ఒక నక్సలైటు పాత్రను పోషించాడు. ఈ సినిమా ఊహించినంతగా విజయవంతమై చరిత్ర సృష్టించింది. ఈ సినిమా విజయవంతమవటానికి వంగపండు ప్రసాదరావు వ్రాసిన పాటలు, పి.ఎల్.నారాయణ సంభాషణలు, నారాయణమూర్తి కథ, చిత్రానువాదము, దర్శకత్వం ఎంతగానో దోహదం చేశాయి. నారాయణమూర్తి సినిమాలన్నీ సమకాలీన సామాజిక సమస్యలు ఇతివృత్తంగా తీసినవే. ఈయన చిత్రీకరించిన సినిమాల్లో నిరుద్యోగం, ప్రపంచ బ్యాంకు విధానాలు, డబ్ల్యూటీవో ఒప్పందం, తృతీయ దేశాల సమస్యలు, పర్యావరణ సమస్యలు, ఆనకట్టలు, నిర్వాసితుల సమస్యలు, భూ సమస్యలు, రాజకీయ అతలాకుతలాలు మొదలైనటువంటి వాటికి అద్దంపట్టాడు. అందువలన బాధిత ప్రజలు ఈయన సినిమాలలోని పాత్రలలో మమేకమైపోయేవారు.ఆ తరువాత వచ్చిన సినిమాలలో దండోరా సినిమా సారా వ్యతిరేక ఉద్యమం చేపట్టడానికి మహిళలకు స్ఫూర్తినిచ్చింది. ఎర్రసైన్యం భూపోరాటానికి అజ్యం పోసింది. ఆ సినిమా తీసినందుకు పోలీసులు నారాయణమూర్తిని విచారణ చేశారు. కొన్నాళ్ళు ఆ సినిమాను నిషేధించారు కూడాను. నారాయణమూర్తి సినిమాల్లో ద్వందార్థ సంభాషణలు, పెద్ద పెద్ద సెట్టింగులు, పేరుమోసిన నటీనటవర్గం, ప్రత్యేక హాస్య సన్నివేశాలు, యుగళగీతాలు మొదలైనవి ఉండవు.




## ఎయిర్ ఏషియా సీఈవో రాజీనామా.. కారణమిదే..

ప్రముఖ బడ్జెట్ ఎయిర్‌లైన్ ఆపరేటర్ ఎయిర్ ఏషియా బెర్హాడ్ మలేషియా యూనిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రియాద్ అస్మత్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఆదివారం నుంచి అమల్లోకి రానున్న ఈ నిర్ణయం ఎయిర్‌లైన్‌లో నాయకత్వంలో చెప్పుకోదగ్గ మార్పును సూచిస్తోంది.కారణమిదేనా?రియాద్ అస్మత్ 2018 జనవరిలో ఎయిర్ ఏషియా సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీ బోర్డులో సలహాదారుగా మారాలనే యోచనతో ఆయన సీఈవోగా వైదొలగడానికి సిద్ధమయ్యారు. అస్మత్ నిష్క్రమణ ప్రకటనలో గల కారణాలకు సంబంధించి నిర్దిష్ట వివరాలు లేవు. అయితే ఎయిర్ ఏషియా ఏవియేషన్ గ్రూప్ పునర్నిర్మాణ కార్యక్రమాలు, సిబ్బంది మార్పులపై రాబోయే అప్‌డేట్‌లను ఇది తెలియజేస్తోంది.




## ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం యూజర్లకు అలర్ట్!

### ఆ ఐడీలు రేపటి నుంచి పనిచేయవు..




ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌లు వాడుతున్నారా..? ఒకటి కంటే ఎక్కువ యూపీఐ యాప్‌లు వినియోగిస్తున్నారా..? అయితే మీకో ముఖ్యమైన సమాచారం.కొన్ని యూపీఐ ఐడీలు డిసెంబర్ 31 నుంచి పనిచేయవు. అవేంటి.. ఎందుకు పనిచేయవు.. ఇక్కడ తెలుసుకోండి..
దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఆన్‌లైన్ పేమెంట్స్ విస్తృతమయ్యాయి. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌లు అందుబాటులోకి వచ్చిన తర్వాత దాదాపుగా ప్రతిఒక్కరూ ఈ యాప్‌లను ఉపయోగించే చెల్లింపులు చేస్తున్నారు. చిరు దుకాణాల దగ్గర నుంచి ఆన్‌లైన్ షాపింగ్ వరకూ యూపీఐ చెల్లింపులే అత్యధికం ఉంటున్నాయి.ప్రస్తుతం ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటివాటితోపాటు ఇంకా మరికొన్ని యూపీఐ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఆయా యాప్‌లు రకరకాల ఆఫర్లు, క్యాష్‌బ్యాక్‌లు వంటివి అందిస్తున్నాయి. దీంతో చాలా మంది వివిధ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని కొద్దికాలం వినియోగించి మళ్లీ వాటి గురించి మరిచిపోతున్నారు. ఇలా 2023 డిసెంబర్ 31 నాటికి ఒక సంవత్సరం పాటు ఇన్‌యాక్టివ్‌గా ఉన్న యూపీఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాలని ఆయా యాప్‌లను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ కోరింది.

**కారణం ఇదే..**

బ్యాంక్ అకౌంట్‌లకు లింక్ చేసిన ఫోన్ నంబర్‌లను డీలింక్ చేయకుండా కస్టమర్‌లు ఫోన్ నంబర్‌లను మార్చినప్పుడు పాత నంబర్‌ల ద్వారా లావాదేవీలు జరగకుండా చూడటమే ఇన్‌యాక్టివ్ యూపీఐ ఐడీల డీయాక్టివేషన్ లక్ష్యమని తెలుస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, 90 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత కొత్త సబ్‌స్క్రైబర్‌లకు టెల్కోలు డియాక్టివేటెడ్ నంబర్‌లను జారీ చేస్తుంటాయి.

## మునుపెన్నడూ చూడని అద్భుతాలు 'ఏఐ'తో సాధ్యం - బిల్ గేట్స్





అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ ప్రజలు కూడా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' టెక్నాలజీని రాబోయే రోజుల్లో ఉపయోగించడం మొదలుపెడతారని, మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ 'బిల్ గేట్స్' వెల్లడించారు.
కృత్రిమ మేధస్సు మనం మునుపెన్నడూ చూడని వేగంతో కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుందని తన బ్లాగ్‌లో రాశారు.

ఇప్పటికే అనేక కంపెనీలు ఏఐ ద్వారా అద్భుతాలు సృష్టిస్తున్నాయని, 2024లో ఇది మరింత వేగవంతం అవుతుందని, దీంతో కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని బిల్ గేట్స్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో మనం ఎప్పుడూ చూడలేని అనేక నూతన ఆవిష్కరణలు ఏఐతో సాధ్యమని అన్నారు.

ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను వెతకడంలో ఏఐ పాత్ర ప్రధానంగా ఉండబోతోందని.. ఎయిడ్స్, టీబీ, మలేరియా వంటి వ్యాధులతో పీడించబడే ప్రజలకు సైతం ఏఐ టూల్స్ సాయపడుతుందని వ్యాఖ్యానిస్తూ.. కొన్ని కంపెనీలు క్యాన్సర్ వంటి వాటిని నయం చేయడానికి కావలసిన మందులను అభివృద్ధి చేయడంలో ఏఐ టెక్నాలజీని ఇప్పటికే వాడుతున్నట్లు తెలిపారు.

ఏఐ టెక్నాలజీ వచ్చినప్పటి నుంచి చాలామంది దిగ్గజ కంపెనీల సీఈఓలు కూడా కొంత ఆందోళన చెందారు. ఏఐ వల్ల ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉందని నిపుణులు కూడా వెల్లడించారు. ఏది ఏమైనా ఏఐ వల్ల కొందరికి నష్టమే వాటిల్లినప్పటికీ కొత్త ఆవిష్కరణలకు ఇది బ్రహ్మాస్త్రంలా ఉపయోగపడుతుందని బిల్ గేట్స్ తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా సగటున ప్రతి రెండు నిమిషాలకు ఒక స్త్రీ ప్రసవ సమయంలో మరణిస్తుందని, ఇలాంటి ప్రమాదాలను తగ్గించడంలో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకోవచ్చు. దీనికోసం 'కోపైలట్' సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ వంటి వాటిని ఉపయోగించుకోవచ్చు.
ప్రమాదాలను కూడా అంచనా వేయడానికి చాట్‌బాట్ ఒక సలహాదారు మాదిరిగా పనిచేస్తుందని, దీని ద్వారా ఎప్పటికప్పుడు సలహాలు తీసుకోవచ్చని, ఇలాంటిది అట్టడుగు వర్గాల వారికి కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. మొత్తం మీద ఏఐ టెక్నాలజీ ఉపయోగించి ఆరోగ్యానికి సంబంధించిన చాలా విషయాలను తెలుసుకోవచ్చని బిల్ గేట్స్ వెల్లడించారు.




## తొలి టెస్టులో టీమ్ఇండియా ఓటమి.. నిన్న రహానే, నేడు పుజారా పోస్టులు

. ఏం చెప్పాలని అనుకుంటున్నారో..?

భారత సీనియర్ ఆటగాళ్లు అజింక్యా రహానే, చెతేశ్వర్ పుజారా ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌ను వీరిద్దరు ఎక్కువగా ఆడనప్పటికీ టెస్టుల్లో టీమ్ఇండియా తరుపున అద్భుత ఇన్నింగ్స్‌లు ఎన్నో ఆడారు.ఒంటి చేత్తో భారత్‌కు ఎన్నో విజయాలను అందించారు. అయితే..
గతకొంతకాలంగా వీరిద్దరు జాతీయ జట్టుకు దూరం అయ్యారు. దక్షిణాఫ్రికా పర్యటనకు వీరిద్దరిని సెలక్టర్లు పక్కన బెట్టారు. దీంతో ఇక వీరి కెరీర్ ముగిసిందనే అభిప్రాయానికి చాలా మంది వచ్చేశారు.అయితే.. వీరిద్దరు మాత్రం ఆశలను కోల్పోలేదు. మరోసారి టీమ్ఇండియా తరుపున ఆడతామనే గట్టి నమ్మకంతో ఉన్నారు. ప్రస్తుతం టీమ్ఇండియా దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. సెంచూరియన్ వేదికగా జరిగిన మొదటి టెస్టు మ్యాచులో భారత్ ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. ఈ క్రమంలో పలువురు మాజీ ఆటగాళ్లు రహానే, పుజారాలను దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపిక చేయకపోవడాన్ని తప్పుబడుతున్నారు. భారత జట్టు ఓటమి నేపథ్యంలో వీరిద్దరు ఒక్క రోజు వ్యవధిలో సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. శనివారం చెతేశ్వర్ పుజారా ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను ఎక్స్ లో పోస్ట్ చేశాడు. రంజీట్రోఫీకి సిద్ధమవుతున్నట్లు ఆ వీడియోకి క్యాప్షన్ ఇచ్చాడు. జనవరి 5 నుంచి రంజీ సీజన్ ఆరంభం కానుంది. సౌరాష్ట్ర తరుపున పుజారా ఆడుతున్నాడు.

## రోహిత్ కంటే విరాట్ ఎంతో బెటర్..

### ఎందుకు మరోసారి కెప్టెన్సీ చేయకూడదు..?




దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో టీమిండియా ఘోర ఓటమిని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ భారత జట్టు దారుణంగా విఫలమైంది.

ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీపై ప్రశ్నల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లి మరోసారి టెస్టుల్లో భారత జట్టును నడిపించాలని బద్రీనాథ్ అభిప్రాయపడ్డాడు.

"విరాట్ కోహ్లికి టెస్టు కెప్టెన్‌గా అద్భుతమైన రికార్డు ఉంది. సారథిగా అతడు జట్టు ఎన్నో చారిత్రత్మక? విజయాలను అందించాడు. వ్యక్తిగత ప్రదర్శన పరంగా కూడా 52 పైగా సగటుతో 5000 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. అతడు 68 టెస్టుల్లో భారత జట్టుకు నాయకత్వం వహిస్తే.. 40 మ్యాచ్‌ల్లో టీమిండియా గెలుపొందింది. కేవలం 17 మ్యాచ్‌ల్లో మాత్రమే ఓటమి పాలైంది.

గ్రేమ్ స్మిత్, రికీ పాంటింగ్, స్టీవ్ వా తర్వాత టెస్ట్ కెప్టెన్‌గా అత్యధిక విజయాలు సాధించాడు. అద్భుతమైన రికార్డు ఉన్న విరాట్ మరోసారి టెస్టుల్లో జట్టు పగ్గాలను ఎందుకు చేపట్టకూడదు? ఈ ప్రశ్నకు ఇదే సరైన సమయం అని భావిస్తున్నాను. టెస్టుల్లో విరాట్‌ను రోహిత్‌తో పోల్చడం సరికాదు.

టెస్టు క్రికెట్‌లో రోహిత్ కంటే కోహ్లి అద్భుతమైన ఆటగాడు. అతడు విదేశాల్లో కూడా భారీగా పరుగులు సాధించాడు. రోహిత్‌కు విదేశాల్లో మంచి రికార్డు లేదు. విదేశాల్లో ఓపెనర్‌గా రోహిత్ ఇప్పటి వరకు తనకు తాను నిరూపించుకోలేకపోయాడు. అటువంటిది ఏకంగా జట్టు సారథ్య బాధ్యతలను అప్పగించారు. నా వరకు అయితే ఇది సరైన నిర్ణయం కాదని" తన యూట్యూబ్ ఛానల్‌లో బద్రీనాథ్ పేర్కొన్నాడు.
కాగా 2022లో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం టీమిండియా టెస్టు కెప్టెన్సీ నుంచి విరాట్ కోహ్లి తప్పుకున్నాడు. అనంతరం రోహిత్ శర్మ భారత టెస్టు కెప్టెన్‌గా బీసీసీఐ ఎంపిక చేసింది. రోహిత్ సారథ్యంలో భారత్ ఇప్పటివరకు 10 టెస్టులు ఆడగా.. ఐదింట విజయం సాధించింది. 2 మ్యాచ్‌లు డ్రా కాగా.. మూడు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది.

## షమీ.. నీ కమిట్‌మెంట్‌కు సలాం..

**వరల్డ్‌కప్ మొత్తం పెయిన్ కిల్లర్స్‌తోనే..!**



టీమిండియా స్వింగ్ సుల్తాన్ మొహమ్మద్ షమీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 2023 వరల్డ్‌కప్‌లో లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచి, టీమిండియా విజయాల్లో కీలకపాత్ర పోషించిన షమీ..
మెగా టోర్నీ ఆద్యాంతం గాయంతో సతమతమయ్యాడని సమాచారం. దీర్ఘకాలిక మడమ సమస్యతో బాధపడుతున్న షమీ నొప్పిని అధిగమించేందుకు ప్రతి మ్యాచ్‌కు ముందు పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్స్ వాడాడని అతని సహచరుడొకరు ప్రముఖ న్యూస్ ఛానెల్‌తో చెప్పాడు.గాయం కారణంగా అప్పటికే కొన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం కోల్పోయిన షమీ.. హార్దిక్ గాయపడ్డాక బెంచ్‌పై కూర్చోకూడదని నిర్ణయించుకున్నాడట. అందుకే రిస్క్ చేసి మరీ బరిలోకి దిగాడట. ఆట పట్ల షమీకి ఉన్న అంకితభావం గురించి తెలిసి అభిమానులు అతన్ని పోరాట యోధుడితో పోలుస్తున్నారు. షమీ.. నీ కమిట్‌మెంట్?కు సలాం అని కొనియాడుతున్నారుకాగా, ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ఫైనల్ వరకు అద్భుతమైన ఆటతీరు కనబర్చి, తుది సమరంలో ఆసీస్ చేతిలో ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీలో షమీ 7 మ్యాచ్‌ల్లో 3 ఐదు వికెట్ల ఘనతల సాయంతో 24 వికెట్లు పడగొట్టాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకునేందుకు వరల్డ్‌కప్ అనంతరం విరామం తీసుకున్న షమీ..

# సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

కుర్చీ మడతపెట్టి..పాట సూపర్








టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్-ఎస్ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.

# రెండేళ్ల కష్టమే ..మా డెవిల్

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందననే రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 'మా 'డెవిల్' సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా 'డెవిల్' చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు



సౌందర్ రాజన్‌గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా ప్దదెనిమిది రోజుల్లోనే సెట్స్‌లోకి అడుగు పెట్టేశారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. వాసుగారు, మొహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. 'బింబిసార' రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ 'డెవిల్' సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు.




# బింబిసారతో పోల్చుకుంటే...

## డెవిల్ కలెక్షన్లు అంతంతమాత్రమే?

టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్ .. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది. కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది.

సినిమా కథలోకి వెళితే.. 1945 లో బ్రిటిష్ సైన్యం నేతాజీని పట్టుకోవడాని పన్నాగాలు పన్నుతుంటుంది. నేతాజీ ఇండియా వస్తున్నారని సీక్రెట్ ఏజెంట్స్ ద్వారా బ్రిటిష్ జనరల్ కు సమాచారం అందుతుంది. అదలావుండగా.. రాసపాడు జమీందారు విజయని ఎవరో హత్య చేస్తారు. ఈ కేసుని విచారించడానికి బ్రిటిష్ సీక్రెట్ ఏజంట్ డెవిల్ (కళ్యాణ్ రామ్)ని రంగంలో దిగుతాడు. తర్వాత ఏమైయింది ? అసలు నేతాజీని పట్టుకోవానికి, విజయ హత్యకు లింక్ ఏమిటనేది చిత్రకథ.



# అమిర్ తనయ ఐరా లవ్‌మ్యారేజ్

3న ముంబైలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమార్తె ఐరా ఖాన్ పెళ్లి వేడుకకు అంతా సిద్ధమవుతోంది. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ శిఖరే ని ఐరా ఖాన్ ప్రేమించి పెళ్లాడబోతోంది. కుమార్తె ప్రేమను ఆమిర్ ఖాన్ అంగీకరించడమే కాకుండా.. వారి పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఐరా, నుపుర్‌ల నిశ్చితార్థం 2022 నవంబర్ 18న జరగగా.. పెళ్లి 2024 జనవరి 3వ తేదీన ముంబైలోని 'తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్'లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వీరి పెళ్లికి సంబంధించి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇరు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం.. ప్రీ వెడ్డింగ్ పనులను జరుపుకుంటూ వస్తున్నారు. రీసెంట్‌గా ముంబైలో ఓ గ్రాండ్ పార్టీని జరిపినట్లుగా కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో ఐరా, నుపుర్ ఒకరినొకరు చూసుకుంటున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. ఇక వీరి మ్యారేజ్ రిసెప్షన్‌కు సంబంధించి బాలీవుడ్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. న్యూ ఇయర్ కావడంతో.. ఆ సెలబ్రేషన్స్‌లో బిజీగా ఉన్న సెలబ్రిటీలు ఈ పెళ్లికి హాజరు కావడం కష్టం అని భావించిన ఆమిర్ అండ్ ఫ్యామిలీ.. రిసెప్షన్‌ను మాత్రం భారీ స్థాయిలో గ్రాండ్‌గా నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జైపూర్‌లో లావిస్ రిసెప్షన్‌ను ప్లాన్ చేశారని, ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరుకానున్నారనేలా టాక్ వినిపిస్తోంది. ఐరా, నుపుర్‌ల విషయానికి వస్తే.. ఆమిర్ ఖాన్ ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ వద్ద.. ఐరా కూడా ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకునేది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి.. ఆ తర్వాత ప్రేమగా మారింది.

# నాగబాబు..వర్మల మధ్య పోస్టుల యుద్ధం

## పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం



మెగా బ్రదర్ నాగబాబు, రామ్ గోపాల్ వర్మల మధ్య మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. రీసెంట్‌గా వర్మ ఓ ఛానల్‌లో తనని టా÷-గ్గ్÷ట్ చేస్తూ ప్రసారాలు చేశారని.. అందుకు సంబంధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై నాగబాబు సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. నాగబాబు చేసిన పోస్ట్‌కు వర్మ కూడా అదే విధంగా ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. వర్మ రిప్లైకి మరోసారి నాగబాబు థ్రెడ్స్ వేదికగా స్పందిస్తూ 'కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి' అంటూ షాకింగ్‌గా స్పందించారు. వర్మ గారు మీరు నా పోస్ట్‌కి స్పందించినందుకు చాల సంతోషంగా ఉంది కొంచెం షాక్‌కి కూడ గురయ్యాను. ఎందుకంటే మీరు చనిపోయి దాదాపు ఇరవై ఏళ్లు దాటింది ఇంకా బతికున్నాను అనుకుని తిరుగుతున్నారు. మీ ఆత్మ మాత్రమే తిరుగుతోంది అది గ్రహించాలి మీరు, ఏదోక రూపంలో నా పోస్ట్‌కి బదులు ఇచ్చినందుకు సంతోషం, ఎప్పటికి మీ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను. కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... అని మెగాబ్రదర్ నాగబాబు థ్రెడ్స్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు.. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన వర్మను ఉద్దేశించి.. ఆర్జీవీ గారిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తప్పు.. నేను కూడా వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్జీవీగారూ మీరేం భయపడకండి.. మీ జీవితానికి ఏ డోఖా లేదు. మీ ప్రాణానికి ఏ అపాయం వాటిల్లదని నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ మాటకొస్తే ఇండియాలో ఏ పనికిమాలిన వెధవ మీకెటువంటి హాని తలపెట్టడు. ఎందుకంటే హీరో, విలన్ కొట్టుకుంటుంటే మధ్యలో కమెడియన్ గాడ్ని ఎవడు చంపడు కదా.. మీరేం వర్రీ అవకండి. నిశ్చింతగా, నిర్భయంగా ఓ ఓడ్కా పెగ్గేసి పడుకోండి. మీ శ్రేయోభిలాషి' అంటూ నాగబాబు పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు వర్మ స్పందిస్తూ.. 'సార్ నా కన్నా పెద్ద కమెడియన్ ఎవడంటే.. నా సినిమాలో మీరు.. మీ తమ్ముడి దగ్గర డబ్బులడుక్కుని టీ తాగి పడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లను చూసిన వారంతా.. మళ్లీ నాగబాబు, వర్మల మధ్య యుద్ధం మొదలైందిరో.. అంటూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.

